మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 176
పేజీలు : 3

బుధవారం 21 జనవరి, 2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


# పురపాలక ఆశావహుల వ్యూహాలు

## విజయం కోసం విశ్వ ప్రయత్నాలు

- ఓటర్లను ప్రసన్నంకు పార్టీల నేతలు






**టీమీడియా,జనవరి20,హైదరాబాద్ బ్యూరో :**

పురపాలక సంఘాల రిజర్వేషన్లు తేలడంతో ఆశావహుల్లో ఉత్సాహం ఉరకలు వేస్తోంది. ఇప్పటికే కొందరు వార్డుల బాట పట్టారు. ఏ వార్డు అయితే మేలని అంతర్మథనంలో పడ్డారు. ఓటర్లు తమకు అనువుగా ఉన్నారా లేదా అన్న వివరాలను తెలుసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. రిజర్వేషన్ల ప్రక్రియకు ముందు ఫలానా వార్డు రిజర్వేషన్? అనుకూలిస్తే తప్పకుండా పోటీ చేయాలని భావించారు. అవి కాస్తా మారిపోవడంతో తలలు పట్టుకుంటున్నారు. తానొకటి తలస్తే దైవమొకటి తలచారని భావిస్తున్న వారు అధికారాన్ని చేజిక్కించుకునేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. కొన్నిచోట్ల పతుల స్థానం రాకపోయే సరికి సతులను నిలబెట్టేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

**మొదలైన అభ్యర్థుల వేట**

వికారాబాద్ జిల్లాలో తాండూరు, వికారాబాద్, పరిగి, కొడంగల్? మున్సిపాలిటీల్లో రిజర్వేషన్లు ఖరారు కావడంతో ప్రధాన పార్టీల్లో అభ్యర్థుల వేట మైదలైంది. గెలుపు గుర్రాలపై నాయకులు దృష్టి సారించారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలను దృష్టిలో ఉంచుకుని అడుగు వేయాలని అనుకుంటున్నారు. అభ్యర్థుల ఎంపిక విషయంలో గతంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా ఉండేందుకు పార్టీలో అభిప్రాయ సేకరణ ముఖ్యమని ఆలోచన చేస్తున్నారు. అందరి అభిప్రాయం మేరకు అభ్యర్థిని ఎంపిక చేసుకుంటే ప్రత్యర్థులను ఢీకొట్టవచ్చని వ్యూహం రచిస్తున్నారు. కొందరు నేతలు వార్డుల వారీగా సమావేశాల్లో తలమునకలయ్యారు. మొత్తం వంద వార్డుల్లో ఎస్సీలకు 13, ఎస్టీలకు 5, బీసీలకు 32, మహిళలకు 28, అన్? రిజర్వుడ్?కు 22 సీట్లు ఉన్నాయి. మొత్తంగా 1,74,221 మంది ఓటర్లు ఉన్నారు.

**పీఠాన్ని దక్కించుకునేందుకు**

గత రెండు సంవత్సరాల కాల వ్యవధిలో తాము చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తూ మున్సిపల్? ఎన్నికల్లో విజయం సాధించాలని అధికార కాంగ్రెస్? పార్టీ భావిస్తోంది. ఉచిత కరెంటు, ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, సన్నబియ్యం వంటి పథకాలతో పాటు పట్టణాల్లో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించాలని సిద్ధం అవుతోంది. పీఠాన్ని దక్కించుకునేందుకు ప్రత్యేక దృష్టి సారించింది. వికారాబాద్?లో ఎస్సీ మహిళ, పరిగిలో బీసీ మహిళ, తాండూరు బీసీ జనరల్, కొడంగల్?లో జనరల్? కేటగిరికి రిజర్వ్? చేశారు. ఇప్పటికే లోక్?సభ సెగ్మెంట్ల వారీగా మంత్రులను ఇంఛార్జ్?లుగా పీసీసీ చీఫ్? మహేశ్? గౌడ్?, సీఎం రేవంత్ రెడ్డి నియమించారు. ఇంఛార్జ్? మంత్రి ఛైర్మన్?గా లోక్?సభ స్థానం పరిధిలోని డీసీసీ అధ్యక్షులు కన్వీనర్లుగా, ఎం?పీలు, ఎమ్మెల్యేలు, లోక్?సభకు పోటీ చేసిన నేతలు, సీనియర్? నాయకులతో స్క్రీనింగ్? కమిటీ వేస్తున్నట్లు పీసీసీ అధ్యక్షుడు మహేశ్? కుమార్? గౌడ్? తెలిపారు. మున్సిపల్? ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థుల ఎంపికతో పాటు అభ్యర్థి గెలుపు వ్యూహరచనపైనా స్క్రీనింగ్? కమిటీలు కీలకంగా పని చేయనున్నట్లు తెలుస్తోంది.

**బీఆర్ఎస్ ప్రయత్నాలు**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకు నోచడంలేదని, స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కారం కావడంలేదన్న అంశాలతో బీఆర్?ఎస్? ముందుకు వెళ్లాలని వ్యూహరచన చేస్తోంది. రుణమాఫీ అందడం లేదని, రబీ వచ్చినా రైతు భరోసా ఊసే లేదని ప్రజలకు వివరించి, ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తోంది.

**కమలం పార్టీకి ఊపిరి**

బీజేపీ సైతం ఈ ఎన్నికల్లో విజయావకాశాలపై అంచనాలు వేస్తోంది. స్థానిక ఎన్నికల్లో అక్కడక్కడా కొందరు అభ్యర్థులు గెలవడంతో ఆ పార్టీకి కొత్త ఊపిరి పోసినట్లు అయింది. ఇప్పుడు ఈ ఎన్నికల్లోనూ పాగా వేయాలని క్షేత్రస్థాయిలో అడుగులు వేస్తోంది కమలం పార్టీ.

# బీజేపీ చేతిలోనే దేశం సురక్షితం

- తెలంగాణలోనూ అధికారంలోకి వస్తాం
- ప్రధాని మోదీ



**టి మీడియా, జనవరి 20 , ఢిల్లీ బ్యూరో :**

భారతీయ జనతా పార్టీ చేతిలోనే దేశం సురక్షితంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నట్లు ప్రధాని మోదీ తెలిపారు. గత 12 ఏళ్లలో ఎన్నో రాష్ట్రాల్లో బీజేపీ ఘన విజయం సాధించిందని గుర్తు చేసుకున్నారు. తొలిసారి బంగాల్?, తెలంగాణలో కూడా అధికారంలోకి రానున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీది మాత్రం ఎల్లప్పుడూ అభివృద్ధి మోడల్? అంటూ చెప్పుకొచ్చారు. దిల్లీలో బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబీన్ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, పలు వ్యాఖ్యలు చేశారు.

**కార్యకర్త అనిపించుకోవడమే గర్వకారణం**

అయితే బీజేపీలో సాధారణ కార్యకర్త కూడా పార్టీ జాతీయ అధ్యక్షుడు కాగలరని ప్రధాని మోదీ తెలిపారు. భారతీయ జనతా పార్టీ నిర్ణయాలు, ఎంపిక అన్నీ ప్రజాసామ్యయుతంగా ఉంటాయని చెప్పారు. దేశ సేవ, ప్రజాసేవ లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేస్తున్నాయన్నారు. కార్యకర్త కేంద్రంగా పార్టీ సిద్ధాంతాలు ఉంటాయని తెలిపారు. బీజేపీ కార్యకర్త అని అనిపించుకోవడమే తన గర్వకారణంగా ఉంటుందని ప్రధాని పేర్కొన్నారు.

**పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉంది**

గతంలో ఎల్?కే అద్వాణీ, వెంకయ్యనాయుడు నేతృత్వంలో ఘన విజయాలు సాధించామని మోదీ గుర్తు చేసుకున్నారు. అందరి కృషితోనే వరుసగా మూడుసార్లు అధికారంలోకి వచ్చేలా పార్టీ ఎదిగిందని చెప్పారు. గ్రామస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉందని తెలిపారు. బీజేపీ చేతిలోనే దేశం సురక్షితంగా ఉంటుందని ప్రజలు భావిస్తున్నట్లు మోదీ తెలిపారు.

**నాయకత్వం మారినా, గమ్యం మారొద్దు**

"బీజేపీలో ప్రత్యేకంగా పదవులు, బాధ్యతలు ఇవ్వాల్సిన అవసరం లేదు. ప్రతి ఒక్క కార్యకర్త స్వయంగా బాధ్యతలు తీసుకోవాలి. పార్టీ కోసం కృషి చేయాలి. కొత్తగా వస్తున్న మార్పులను పార్టీ అందిపుచ్చుకోవాలి, అనుసరించాలి. రేడియో నుంచి ఏఐ పరిజ్ఞానం వరకు అన్నింటినీ ఉపయోగించుకోవాలి. పార్టీ బాధ్యతలను జీవనశైలిగా భావించాలి. బాధ్యతలు ఒకరి నుంచి ఒకరికి మారుతాయి, లక్ష్యం మారదు. నాయకత్వం మారినా మన గమ్యం మారొద్దు. సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు మరింత చేరువ కావాలి" అంటూ మోదీ పిలుపునిచ్చారు.

**కేరళలో కూడా అవకాశాలు**

గత 12 ఏళ్లలో ఎన్నో రాష్ట్రాల్లో బీజేపీ ఘన విజయం సాధించిందని ప్రధాని మోదీ తెలిపారు. గతంలో గెలవని రాష్ట్రాల్లోనూ ఈ 12 పన్నెండేళ్లలో గెలిచి చూపించామని అన్నారు. తొలిసారి బంగాల్?, తెలంగాణలో కూడా అధికారంలోకి రానున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. కేరళలో కూడా బీజేపీ గెలిచే అవకాశాలు ఉన్నాయని మోదీ అన్నారు. దేశంలో ఒక్కో పార్టీది ఒక్కో విధానమని, కాంగ్రెస్? పార్టీది కుటుంబ మోడల్? అంటూ విమర్శించారు. బీజేపీది మాత్రం ఎల్లప్పుడూ అభివృద్ధి మోడల్? అంటూ చెప్పుకొచ్చారు.

**నితిన్ నబీన్‌కు మోదీ అభినందనలు**

ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా తాను అభివర్ణించిన బీజేపీకి అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు నితిన్ నబీన్?కు అభినందనలు తెలిపారు మోదీ. ఆయన బాధ్యత కేవలం బీజేపీని నిర్వహించడంతోనే ముగిసిపోదని అన్నారు. "పార్టీ విషయానికి వస్తే, నితిన్ బాస్, నేను ఒక పార్టీ కార్యకర్తను. ఇప్పుడు గౌరవనీయులైన నితిన్ నబీన్ జీ మనందరికీ అధ్యక్షుడు. ఆయన బాధ్యత కేవలం బీజేపీని నిర్వహించడం మాత్రమే కాదు, ఎన్డీఏ మిత్రపక్షాలన్నింటి మధ్య సమన్వయం ఉండేలా చూడటం కూడా" అని ప్రధానమంత్రి అన్నారు. రాబోయే దశాబ్దాల ప్రాముఖ్యాన్ని నొక్కి చెబుతూ, ప్రధాని మోదీ, "రాబోయే 25 సంవత్సరాలు చాలా ముఖ్యమైనవి. ఈ కాలంలోనే అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించాల్సి ఉంది. అది జరగడం ఖాయం" అని అన్నారు. నితిన్ పార్టీ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. నితిన్ నబీన్?లో ఉన్న యువశక్తి, అనుభవం పార్టీకి పనికొస్తుందని చెప్పారు. 45 ఏళ్ల నబిన్ ఆర్థిక, సామాజిక, సాంకేతిక రంగాలలో పెద్ద మార్పులను చూసిన తరానికి చెందినవారని తెలిపారు.

# బిజినెస్ ఫ్రెండ్లీ స్టేట్‌గా మారుస్తున్నాం

### సీఎం చంద్రబాబు



**టి మీడియా, జనవరి 20 , అమరావతి :**

వచ్చిన ప్రతిసారి నిపుణుల నుంచి కొత్త విషయాలు తెలుసుకుంటున్నా, కొత్త ఆలోచనలు పంచుకుంటున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రపంచ ఆర్థిక సదస్సులో పారిశ్రామికవేత్తలతో భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించిన బ్రేక్ ఫాస్ట్ సెషన్?కు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరయ్యారు. భారత్ కేంద్రంగా అభివృద్ధి – ఏపీ సానుకూలతలపై సీఐఐ బ్రేక్ ఫాస్ట్ సెషన్?లో సీఎం ప్రసంగించారు. "దశాబ్దాలుగా దావోస్?లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సుకు హాజరవుతున్నానని దావోస్?కు వచ్చిన ప్రతిసారీ పారిశ్రామికవేత్తలు, నిపుణుల నుంచి కొత్త విషయాలు తెలుసుకుంటూన్నా, కొత్త ఆలోచనలు పంచుకుంటూన్నా" అని చంద్రబాబు అన్నారు. టెక్నాలజీ సహా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులను తెలుసుకుని పాలసీలు రూపొందిస్తానని వెల్లడించారు. దావోస్?లో ప్రపంచ పారిశ్రామికవేత్తల ఆలోచనలు అర్థం చేసుకుని రాష్ట్రాన్ని బిజినెస్ ఫ్రెండ్లీ స్టేట్?గా మారుస్తున్నామని తెలిపారు. నాలెడ్జ్ ఎకానమీ దేశ ఆర్థిక వ్యవస్థనే మారుస్తుందని సంపద సృష్టి జరుగుతుందని వ్యాఖ్యానించారు. భారతీయులు, అందులోనూ తెలుగు ప్రజలు టెక్నాలజీని అందిపుచ్చుకోవటంలో ముందుంటారని స్పష్టం చేసారు. టెక్నాలజీని సమర్థంగా వినియోగించుకుంటేనే అద్భుత ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. మరే దేశంలో లేని యువశక్తి భారత్?లో ఉందన్నారు. దేశానికి నేడు తిరుగులేని సమర్థ నాయకత్వం ఉందని తెలిపారు.

**ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది**

ప్రస్తుతం ఏ రంగంలో అయినా పెట్టుబడులకు భారతదేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు అత్యుత్తమ గమ్య స్థానాలని వెల్లడించారు. 2047కు భారత్ ప్రపంచ శక్తిగా మారుతుందని ప్రతి ఒక్కరూ ఈ గ్రోత్ స్టోరీని చూస్తారనున్నారు. గతంలో పారిశ్రామికవేత్తలను ఏపీకి తేవాలంటే చాలా కష్టపడాల్సి వచ్చేదని ప్రస్తుతం తెలుగు ప్రజల విజయాలు, ఏపీ బ్రాండ్ సానుకూల అంశంగా మారాయని వెల్లడించారు. ప్రతీ రంగంలో నిర్దిష్టమైన లక్ష్యాలతో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని స్పష్టం చేశారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కావాలి, ఏపీకి రావాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని ప్రోత్సహిస్తుందని తెలిపారు.

**వచ్చే 3-4 ఏళ్లలో ప్రకృతి సేద్యం లక్ష్యంగా**

గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తితో కొత్త చరిత్రకు నాంది పలికామన్న సీఎం ఇక ప్రపంచ దేశాలకు ఎగుమతి చేస్తామని తెలిపారు. వ్యవసాయం రంగంతో పాటు వైద్య రంగంలోనూ డ్రోన్లను ఉపయోగించబోతున్నామన్నారు. 2026లో డ్రోన్ అంబులెన్స్ కూడా ఏపీలో ప్రారంభించే ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే

# జ్యూరిక్ చేరుకున్న సీఎం రేవంత్ బృందం

### స్వాగతం పలికిన ప్రవాస తెలంగాణవాసులు



**టి మీడియా, జనవరి 20 ,హైదరాబాద్ బ్యూరో :**

ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి దావోస్ వెళ్లిన విషయం తెలిసిందే. సీఎం బృందం స్విట్జర్లాండ్లోని జ్యూరిక్చేరుకుంది. అక్కడి విమానాశ్రయంలో సీఎంకు ప్రవాస తెలంగాణ వాసులు ఘన స్వాగతం పలికారు. జ్యూరిక్ నుంచి రేవంత్ బృందం దావోస్?కు వెళ్లనుంది. అక్కడ నాలుగు రోజుల పాటు సమావేశాల్లో పోల్గొననుంది. వివిధ సంస్థల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలతో సీఎం చర్చలు జరపనున్నారు. తెలంగాణ రైజింగ్ 2047 రోడ్? మ్యాప్?తో పాటు రాష్ట్రంలో పెట్టుబడులకు గల అవకాశాలు, ప్రభుత్వ విధానాలను ముఖ్యమంత్రి వారికి వివరించనున్నారు.

**తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్**

తెలంగాణను ఏఐ రంగంలో గ్లోబల్ లీడర్?గా నిలబెట్టే దిశలో రాష్ట్ర ప్రభుత్వం ఒక చరిత్రాత్మక అడుగు వేయనుంది. తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్? హబ్? (టీఏఐహెచ్?)ను నేడు స్విట్జర్లాండ్?లోని దావోస్?లో ప్రారంభించనుంది. ప్రపంచ ఆర్థిక వేదిక వార్షిక సదస్సులో భాగంగా దావోస్?లోని మౌంటెన్ ప్లాజాలో ముఖ్యమంత్రి రేవంత్?రెడ్డి టీఏఐహెచ్?ను ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రపంచవ్యాప్తంగా పలువురు ప్రభుత్వాధినేతలు, పరిశ్రమల అధినేతలు, టెక్నాలజీ రంగ ప్రముఖులు హాజరు కానున్నారు.

**తొలి ప్రపంచ ఏఐ ప్రయోగ వేదిక**

ఏఐ పరిజ్ఞానాన్ని వినియోగించడం, ఏఐ ఆవిష్కరణలను వేగవంతం చేయడానికి ప్రత్యేకంగా రూపొందించిన స్వతంత్ర సంస్థగా టీఏఐహెచ్? తొలి ప్రపంచ ఏఐ ప్రయోగ వేదికగా పనిచేస్తుంది. దావోస్?లో తాము కేవలం పెట్టుబడులు మాత్రమే అడగడం లేదని, నూతన ఆవిష్కరణలు, ప్రతిభల మేలుకలయికగా ఉన్న తెలంగాణలో ఏఐ భవిష్యత్?ను నిర్మిచడానికి ప్రపంచ దేశాలను ఆహ్వానిస్తున్నామని రేవంత్?రెడ్డి ఇప్పటికే స్పష్టంచేశారు. దావోస్?లో ఈ నెల 20 నుంచి 23 వరకు జరగనున్న ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సుకు హాజరయ్యేందుకు ఆయన సోమవారం ఉదయం మేదారం నుంచి నేరుగా శంషాబాద్? అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్?రెడ్డి తదితరులతో కలిసి దావోస్?కు పయనమయ్యారు.

# అక్రమాలు బయటపట్టినందుకే నోటీసులు

- మాజీ మంత్రి కేటీఆర్



**టి మీడియా, జనవరి 20 ,హైదరాబాద్ బ్యూరో :**

కాంగ్రెస్ ప్రభుత్వ అక్రమాలు, అవినీతిని ప్రజల్లోకి తీసుకెళ్తున్నందుకే తమపై కేసులు పెడుతున్నారని మాజీ మంత్రి కేటీఆర్? మండిపడ్డారు. కేవలం రెండేళ్లలోనే కాంగ్రెస్ సర్కారుపై ఎన్నో అవినీతి ఆరోపణలు వస్తున్నాయని ధ్వజమెత్తారు. బీఆర్?ఎస్ డిప్యూటీ ఫ్లోర్? లీడర్? హరీశ్? రావుకు సిట్? ద్వారా నోటీసులు ఇచ్చి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. సీఎం రేవంత్?రెడ్డి, తన బావమరిదితో కలిసి వెయ్యి కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. ఈ అక్రమాలు బయటపెట్టినందుకే ఫోన్? ట్యాపింగ్? కేసులో హరీశ్?రావుకు నోటీసులు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**సిట్ విచారణ కాదు పిచ్చి విచారణ**

న్యాయం కోసం అత్యున్నత ధర్మాసనం సుప్రీంకోర్టు కోర్టుకైనా వెళ్తామని కేటీఆర్? స్పష్టం చేశారు. ఇది సిట్ విచారణ కాదని, పిచ్చి విచారణ అని ఆయని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని అన్నారు. హామీలు నెరవేర్చలేక నిలదీసిన వారిపై కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇన్ని కమిషన్లు వేశారు, విచారణ చేశారు ఒక్కటైనా నిరూపించారా? అని సూటిగా ప్రశ్నించారు. ఫోన్? ట్యాపింగ్? కేసులో ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్తే అక్కడ కేసును కొట్టి వేశారని చెప్పారు.

**సైట్ విజిట్ చేయాలనే నిబంధన** సోమవారం హరీశ్?రావు సీఎం రేవంత్?రెడ్డి బావ మరిది సృజన్? రెడ్డి స్కామ్?ను బయటపెట్టగానే హరీశ్?రావుకు సిట్ నుంచి

మిగతా 3లో..



## బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబీన్

### ఢిల్లీలో సంబరాలు

3లో..

# దగ్గరపడుతున్న గడువు

## ఒత్తిడి పెంచుతున్న బలగాలు

**టి మీడియా, జనవరి 20 ,హైదరాబాద్ బ్యూరో :**

మర్చి నాటికి వామపక్ష తీవ్రవాదాన్ని లేకుండా చేస్తామని చెబుతున్న కేంద్రం ఆ దిశలో మరో కీలక అడుగు ముందుకు వేసింది. మావోయిస్టులకు చెక్ పెట్టేందుకు తెలంగాణ – ఛత్తీస్?గఢ్? రాష్ట్రాల్లో విస్తరించిన కీకారణ్యంపై భద్రతా యంత్రాంగం పాగా వేసింది. ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని పామునూరు గుట్టపై ఎఫ్?వోబీ (ఫార్వర్డ్? ఆపరేటింగ్ బేస్?)ని ఏర్పాటు చేసింది. కేంద్ర సాయుధ బలగాలతో కూడిన యూనిట్?ను మంగళవారం అధికారికంగా ప్రారంభించేందుకు సర్వం సిద్ధమైంది.



**కర్రెగుట్టపై తొలి భద్రతా క్యాంపు**

ఎత్తయిన కొండలతో క్లిష్టమైన భౌగోళిక పరిస్థితులున్న కర్రెగుట్టలపై తొలి క్యాంపును ఏర్పాటు చేశారు. ఛత్తీస్?గఢ్?లోని అబూజ్?మడ్?తో పాటు తెలంగాణలోని ఈ గుట్టలను మావోయిస్టు అగ్రనేతలు, దళాలు స్థావరంగా చేసుకుని కొన్ని సంవత్సరాలుగా కార్యకలాపాలు సాగిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ఏర్పాటు చేయనున్న క్యాంపు కీలకం కానుందని కేంద్రం భావిస్తోంది. ములుగు జిల్లాలోని వాజేడు మండలం మురుమూరులో ఇప్పటికే ఓ ఎఫ్?వోబీని నిర్వహిస్తున్నారు. రాష్ట్రానికి ఆనుకొని ఉన్న ఛత్తీస్?గఢ్? బీజాపూర్? జిల్లాలో ఇప్పటికే నంబి, గల్గం, గుంజపర్తి, తడపల, పూజారికాంకేర్ ప్రాంతాల్లో బేస్? క్యాంపులు కొనసాగుతున్నాయి.

**ఖాళీ అవుతున్న దండకారణ్యం**

ఆపరేషన్? కగార్?తో మావోయిస్టులపై గురిపెట్టిన కేంద్ర బలగాలు దూకుడును పెంచి లొంగుబాట్లను ప్రోత్సహిస్తూనే వేట కొనసాగిస్తున్నాయి. తాజాగా కర్రెగుట్టలతో మిళితమై ఉన్న ఛత్తీస్?గఢ్?లోని నేషనల్? పార్కు ఏరియాలో తాజాగా జరిగిన ఎన్?కౌంటర్లలో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. ఇప్పటికే ఛత్తీస్?గఢ్?తో పాటు తెలంగాణకు చెందిన జేఎండబ్ల్యూపీ (జయశంకర్?, ములుగు, వరంగల్, పెద్దపల్లి), బికే- ఏఎస్?ఆర్? (భద్రాద్రి – అల్లూరిసీతారామరాజు), డివిజన్? కమిటీలకు చెందిన కీలక మావోయిస్టులు, రాష్ట్ర కమిటీ సభ్యులు లొంగిపోయారు. పీఎల్?జీఏ కీలక నేత హిడ్మా ఎన్?కౌంటర్?లో బలైన విషయం తెలిసిందే. కొద్దికొద్దిగా ఖాళీ అవుతున్న దండకారణ్యాన్ని త్వరలోనే నక్సల్ విముక్తి ప్రాంతంగా ప్రకటించేందుకు కేంద్రం సిద్ధమవుతున్నట్లు సమాచారం.

**9 కిలోమీటర్ల రహదారి**

కీకారణ్యంలోని పామునూరు గుట్టపై ఏర్పాటు చేసిన ఎఫ్?వోబీకి ప్రభుత్వం రోడ్డు మార్గాన్ని కల్పించింది. వాజేడు మండలం మురుమూరు గుట్ట నుంచి పామునూరు వరకు దాదాపు 9 కిలోమీటర్ల మేర అటవీ ప్రాంతంలో రోడ్డు నిర్మించారు. నెల రోజులకుపైగా శ్రమించిన అధికారులు అటవీశాఖ సమన్వయంతో అవసరమైన ప్రాంతాల్లో పనులను పూర్తి చేసినట్లు తెలుస్తోంది. పామునూరు ఎఫ్?వోబీరి సామగ్రి, నిత్యావసరాలు సమకూర్చేందుకు ఈ రోడ్డు ఉపయోగపడనుంది.

**మరో వేటకు సిద్ధం**

ప్రస్తుతం మావోయిస్టులకు ఉద్యమంలో కీలక నేతల్లో ఒకరైన సున్నం చంద్రయ్య ఎలియాస్? మంగు ఎలియాస్ పాపారావును భద్రతా దళాలు లక్ష్యంగా చేసుకున్నాయి. సుక్మా జిల్లా నిమ్మలగూడెం గ్రామానికి చెందిన పాపారావు డికేఎస్?జడ్?సీఎం నుంచి పశ్చిమ బస్తర్ డివిజన్?కు కార్యదర్శిగా ఎదిగాడు. ఛత్తీస్?గఢ్ అడవుల్లో మావోయిస్టులు సంచరించే బీజాపూర్ జిల్లాలో ఇప్పటి వరకు యుద్ధ తంత్రాలలో ఆరితేరినవారు సుమారు వంద మందికి పైగా చురుకైన మావోయిస్టులు ఉన్నట్లు నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి. వీరిలో పాపారావు అత్యంత కీలకమైన నాయకుడు. అతడిని బంధించేందుకు బలగాలు ఉన్నతస్థాయి వ్యూహాలతో అడుగులు వేస్తున్నాయి. దశాబ్దాలుగా మావోయిస్టులకు పెట్టని కోటగా మారిన బీజాపూర్? జిల్లాలో ఇతడు చురుగ్గా ఉన్నాడని, అనేక ప్రధాన దాడుల్లో సూత్రధారి అని చెబుతున్నాయి. కుత్రు – బెద్రే రోడ్డులో జరిగిన ఐఈడీ పేలుడుకు ప్లాన్? చేసింది పాపారావు అని పేర్కొంటున్నాయి. అనేక మంది జవాన్ల మృతికి కారకుడు అని స్పష్టం చేస్తున్నాయి. ఇతడిపై రూ. 50 లక్షల రివార్డు ప్రకటించారు. ప్రస్తుతం పాపారావుతో పాటు మరికొందరు నాయకులే లక్ష్యంగా భద్రతా దళాలు నిఘా సమాచారం సేకరిస్తున్నాయి.



## పనులను పర్యవేక్షించిన మంత్రి

**టీ మీడియా, జనవరి 20, ఆత్మకుర్:**

మక్తల్ నియోజకవర్గం ఆత్మకూరు పట్టణంలో మంత్రి శ్రీహరి పర్యటించారు. రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి 123 కోట్లతో కృష్ణానదిపై జూరాల వద్ద నిర్మించనున్న బ్రిడ్జి దగ్గర గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి తో కలిసి మంత్రి పరిశీలించారు. కృష్ణా నదిపై నిర్మించనున్న బ్రిడ్జి పై సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే వనపర్తి నుండి మంత్రాలయం ఎమ్మిగనూరు వెళ్లే ప్రయాణికులకు దాదాపు 40 కిలోమీటర్ల దూరం తగ్గుతుందని మంత్రి తెలిపారు. వనపర్తి నుండి వయా కొత్తకోట, మదనాపురం, ఆత్మకూరు, గద్వాల మీదుగా మంత్రాలయం వెళ్ళొచ్చని మంత్రి తెలియజేశారు. నాలుగు లేన్ ల రహదారి ఏర్పడిన తర్వాత ఆత్మకూరులో రవాణా రద్దీ, పెరుగుతుందని స్పష్టం చేశారు. ఆత్మకూరు, గద్వాల మధ్య రాకపోకలు సాగించే ప్రయాణికులకు చాలా సమయం పడుతుందని, బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే పావుగంట లోపే గద్వాల, ఆత్మకూరు కు చేరుకోవచ్చని మంత్రి తెలిపారు. ఈ వంతెనతో నాలుగు నియోజకవర్గాలకు లాభం చేకూరుతుందన్నారు. విద్యా వ్యాపారాలకు చాలా లాభం జరుగుతుందన్నారు. నెలన్నర లో వంతెన నిర్మాణ పనులు ప్రారంభించనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు. ఇక్కడ వంతెన వస్తుందనిఎవరూ ఊహించలేదన్నారు. మక్తల్,గద్వాల, దేవరకద్ర, వనపర్తి శాసనసభ్యుల తరఫున సీఎం కు కృతజ్ఞతలు తెలిపారు మంత్రి వాకిటి. ఆత్మకూరు జూరాల వద్ద కృష్ణా నది వద్దకు రావడం తో చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కొత్తగా బ్రిడ్జి నిర్మాణం జరుగుతుందని తెలిసి ఆయా గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి ని కలిసిన ప్రతీ ఒక్కరూ సంతోషం తో ధన్యవాదాలు తెలుపుతున్నారు. ఇన్ని ఏండ్లలో వంతెన గురించి ఎవరూ పట్టించుకోలేదని, ఇప్పుడు కల సాకారం అవుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రామతుల్లా, పట్టణ అధ్యక్షులు నల్గొండ శీను తదితర మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గేమ్స్ ఆడొద్దు అన్నందుకు యువతి ఆత్మహత్యాయత్నం

**టి మీడియా, జనవరి 20 , మెదక్ :**



ఇటీవలి కాలంలో యువతీ యువకులు చిన్న చిన్న కారణాలకే క్షణికావేశంలో దారుణాలకు ఒడిగడుతున్నారు. చదువులో రాణించడం లేదని, జాబ్ రావడం లేదని, లవ్ ఫెయిల్ అయ్యిందని, తల్లిదండ్రులు మందలించారని ఇలా రకరకాల కారణాలతో తనువులు చాలిస్తున్నారు. తాజాగా మెదక్ జిల్లా హావేలిఘనపూర్ (మం) ముత్తాయిపల్లిలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. మొబైల్ లో గేమ్స్ ఆడొద్దని తల్లిదండ్రులు మందలించినందుకు 19 ఏళ్ల యువతి షాకింగ్ డెసిషన్ తీసుకుంది. ఫోన్లో గేమ్స్ కి బానిసైన శిరీష(19). తరచు మొబైల్ వాడొద్దని హెచ్చరించినప్పటికీ తీరు మార్చుకోకపోవడంతో తల్లి మందలించింది. దీంతో మనస్తాపానికి గురైన యువతి ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించి ప్రాణాలు కోల్పోయింది. కూతురి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## 90 రోజుల ముందే టికెట్ ధరల పెంపు

- **హైకోర్టు ఆదేశం**

**టి మీడియా, జనవరి 20 ,హైదరాబాద్ బ్యూరో :**

టికెట్ ధరల పెంపు ఉత్తర్వులను 90 రోజుల ముందే ఇవ్వాలని హైకోర్టు ఆదేశించింది. టికెట్ ధరల పెంపు ఉత్తర్వులను సవాల్ చేసిన న్యాయవాది విజయ్ గోపాల్? రాజాసాబ్ చిత్రం టికెట్ ధరలపై ఈ నెల 9న హైకోర్టులో వాదనలు వినిపించారు. మన శంకరవరప్రసాద్ గారు చిత్రానికి టికెట్ ధరలు పెంచుతూ ఈ నెల 8న ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులను కోర్టు దృష్టికి జీపీ తీసుకురాలేదని విజయ్ గోపాల్ అన్నారు. ఇకపై టికెట్ ధరల పెంపు ఉత్తర్వులను చిత్ర విడుదలకు 90 రోజుల ముందు జారీ చేయాలని హోంశాఖకు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

**తదుపరి విచారణ వాయిదా**

హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిపై కోర్టు ధిక్కరణ కేసు నమోదైంది. కోర్టు ధిక్కరణ కింద హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శికి నోటీసులు జారీ అయ్యాయి. 'మన శంకరవరప్రసాద్ గారు' చిత్రానికి టికెట్ ధరల పెంపు విషయంలో నోటీసులు జారీ అయ్యాయి. కౌంటర్ దాఖలు చేయాలని జీపీని ఆదేశిస్తూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణను హైకోర్టు వాయిదా వేసింది.

**టికెట్ల ధరల పెంపు కోసం నా వద్దకు రావొద్దు**

సినిమా ఇండస్ట్రీ గురించి పట్టించుకోవడం మానేశానని గతంలో సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. "పుష్ప" సినిమా తర్వాత బెనిఫిట్ షోలు, టికెట్ ధరల పెంపు ఉండదని గతంలోనే పేర్కొన్నట్లు గుర్తు చేశారు. ఈ విషయంలో తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు. టికెట్ల పెంపు విషయమై తన వద్దకు ఎవరూ రావద్దని అన్నారు. ఇటీవల సినిమా టిక్కెట్లు ధరల పెంపు సంబంధించి ఏ ఫైల్ తన వద్దకు రాలేదని వెల్లడించారు. ఈ విషయంలో తనను ఎవరూ సంప్రదించలేదని తెలిపారు. తాను ఏ ఫైల్ పైనా సంతకం పెట్టలేదని స్పష్టత ఇచ్చారు. గతంలో పుష్ప సినిమా



సమయంలో మహిళ చనిపోతే ఎవరూ ముందుకు రాకపోతే తానే రూ.25 లక్షలు సాయం అందించానని తెలిపారు. ఆ సినిమా నిర్మాత కూడా సాయం చేయలేదని తెలిపారు. ఆ బాధిత అబ్బాయిని ఆదుకుంటాను, చదివిస్తాను అని తండ్రికి కూడా చెప్పానని ప్రస్తావించారు. సినిమా బెనిఫిట్ షోలు, టికెట్ల ధరల పెంపు కోసం తన వద్దకు ఎవరూ రావద్దని కూడా చెప్పానని మంత్రి కోమటిరెడ్డి హైదరాబాద్ మంత్రుల నివాస ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడారు.




## నియమాలు పాటించు - ప్రాణాలు కాపాడు

**టీ మీడియా, జనవరి 20, చిన్నంబావి:**

జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, ఐపీఎస్ ఆదేశాల మేరకు చిన్నంబావి మండల ఎస్ ఐ ఏ నాగరాజు, ఆధ్వర్యంలో వెలగొండ గ్రామంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ ఏ నాగరాజు, పోలీస్ సిబ్బంది తో కలిసి రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ద్విచక్ర వాహనదారులకు, గ్రామ ప్రజలకు రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, హెల్మెట్ గురించి విస్తృతంగా అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించకపోవడం వల్ల సంభవించే ప్రాణాంతక ప్రమాదాలు, తలకు గాయాలు జరిగే అవకాశాలు అధికంగా ఉంటాయని వివరించారు. హెల్మెట్ వాడకం వలన ప్రమాద తీవ్రతను గణనీయంగా తగ్గించవచ్చని, ప్రతి వాహనదారుడు తన ప్రాణ భద్రతను స్వయంగా కాపాడుకోవాల్సిన బాధ్యత కలిగి ఉండాలని తెలియజేశారు. అలాగే అధిక వేగంతో వాహనం నడపరాదని, మద్యం సేవించి వాహనం నడపడం చట్టరీత్యా నేరమని, మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్, లైన్ డిసిప్లిన్?, ను తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులకు సూచనలు ఇవ్వడం జరిగింది. రోడ్డు భద్రత అనేది ఒక్క పోలీస్ శాఖ బాధ్యత మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. భవిష్యత్తులో కూడా రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు, ప్రజల్లో రోడ్డు భద్రత పై అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ ఏ నాగరాజు, పోలీస్ అధికారులు, వెలగొండ గ్రామ సర్పంచ్ శరత్ కుమార్ రెడ్డి, ఉప సర్పంచ్, వార్డు మెంబర్, యువకులు, పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.



## అంధ విద్యార్థుల గోల్బాల్ పోటీలు విజయోత్సవ ర్యాలీ

**టీ మీడియా ,జనవరి 20 ,ఆత్మకూరు:**

వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణంలోని సమ్మిళిత ఫౌండేషన్ అంధ విద్యార్థులు ఇటీవల జరిగిన జాతీయ గోల్ బాల్ పోటీలలో ప్రథమ స్థానం సాధించిన సందర్భంగా స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించారు. స్వామి వివేకానంద విగ్రహం వద్ద ర్యాలీ ప్రారంభోత్సవంలో రాష్ట్ర క్రీడ యువజను ల శాఖామంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి,మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్ల పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ సమ్మిళిత ఫౌండేషన్ అంద విద్యార్థులు జాతీయ స్థాయిలో విజయం సాధించడం ఎంతో గర్వకారణమని క్రీడాకారులను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరుతూ, అందుకు మంత్రిగా తాను సంపూర్ణ సహకారం అందిస్తానని చెప్పారు. వీరికి తర్వాత మున్సిపల్ కార్యాలయం వరకు జరిగిన ఈ విజయోత్సవ ర్యాలీలో సమ్మిళిత ఫౌండేషన్ నిర్వాహకులు జి. శివ కుమార్ పట్టణంలోని శ్రీ వాణి హై స్కూల్, అక్షర స్కూల్. ఎంపీపీ ఎస్ ( కేపీటీ) భవిత సెంటర్ దివ్యాశీగులు జిల్లా పరిషత్ బాలికల పాఠశాల. విద్యార్థిని విద్యార్థులు వివేకానంద సేవా సమితి సభ్యులు బాలు, మ్యాడమ్ శీను, డీకే విశ్వ ప్రకాష్, అరుణ కుమార్, తాండూర్ కిషోర్, ఆవోపా అధ్యక్షులు తాళ్లపల్లి నాగరాజు , శ్రీ సాయి మందిరం కార్యదర్శి ప్రభాకర్ రావుతో పాటు పలువురు పుర ప్రముఖులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసి ఆదర్శ మున్సిపాలిటీగా చేస్తా

- **ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి**

**టీ మీడియా ,జనవరి 20 ,దేవరకద్ర:**

మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూగత పదేళ్ల బిఆరచవతీతీచస్ పాలనలో దేవరకద్ర పట్టణ అభివృద్ధి కుంటుపడిందని, కమిషన్లు వచ్చే పనులు తప్ప ప్రజలకు ఉపయోగపడే పనులను చేయలేదని, అండర్పాస్ నిర్మించాల్సిన చోట ఫ్లైఓవర్ నిర్మించి దేవరకద్రను రెండుగా చీల్చారని గత ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.



గత ప్రభుత్వం పదేళ్లుగా అధికారంలో ఉండి దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో ఒక డిగ్రీ కాలేజ్ ను తీసుకు రాలేదని, హాస్పిటల్ , కోర్ట్ ను ఏర్పాటు చేయలేదని, దేవరకద్ర పట్టణాన్ని మున్సిపాలిటీగా గుర్తించలేదని గత ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు చేశామని, కాలేజ్ భవన నిర్మాణానికి ప్రభుత్వం ఇప్పటికే ఆరు కోట్ల నిధులు కేటాయించి త్వరలో డిగ్రీ కాలేజ్ భవన నిర్మాణాన్ని చేపడతామని అన్నారు.ఇప్పటికే 100 పడకల హాస్పిటల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, పనులు ప్రారంభమయ్యాయని, త్వరలో పనులు పూర్తవుతాయని, అదేవిధంగా తొందర్లోనే కోర్టు కార్యకలాపాలు మొదలవుతాయని అన్నారు. అంతేకాక ఇటీవల 25 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసుకున్నామని, నేడు అయిదు కోట్ల నిధులతో నూతన మున్సిపల్ ఆఫీస్ కు సంబంధించిన భవన నిర్మాణానికి భూమి పూజ చేశామని, దేవరకద్ర మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు. నియోజకవర్గ వ్యాప్తంగా పైరవీలకు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను మంజూరు చేశామని, పదేండ్లు అధికారంలో ఉన్న బిఆరచవతీతీచస్ ప్రభుత్వం దేవరకద్ర పట్టణంలో ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇల్లు, ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని, మన ప్రభుత్వం దేవరకద్ర పట్టణంలో మొదటి విడతలో 71 ఇందిరమ్మ ఇండ్లు , రేషన్ కార్డులు ఇచ్చామని అన్నారు, త్వరలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లను ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా, రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందని, రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.మహిళల అభ్యున్నతే లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు, మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ, వారి పేరు మీదనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, ప్రతి మహిళ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ స్ఫూర్తితో ఉక్కు మహిళగా ఎదగాలని కోరారు. ఇందిరమ్మ స్ఫూర్తితో తెలంగాణ ప్రభుత్వం ముందుకెళ్తోందని, మహిళలు పెట్రోల్ బంకులు, ఆర్టీసీలో వెయ్యి బస్సులను మహిళలకు యజమానులను చేశామన్నారు, వడ్డీలేని రుణాలు, సోలార్ యూనిట్లు, పెట్రోల్ పంప్ ల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం, ఇందిరమ్మ క్యాంటీన్ల నిర్వహణ లాంటి కార్యక్రమాలను మహిళా సంఘాలకే అప్పగించామన్నారు. తెలంగాణ ఆడబిడ్డలకు ప్రభుత్వం తరఫున సారీ పెట్టి గౌరవించాలని ఉద్దేశంతో కోటి మంది ఆడబిడ్డలకు కోటి చీరలు పంపిణీ చేస్తున్నామన్నారు, స్వయం సహాయక సంఘాల మహిళలతో పాటు తెల్ల రేషన్ కార్డు ఉన్న 18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు చీర ఇస్తున్నామని తెలియజేశారు.

## చెరువును సందర్శించిన కాంగ్రెస్ నాయకులు


**టీ మీడియా, జనవరి 20, మంథని:**



అడవి శ్రీరాంపూర్ గ్రామంలో గల కొత్త మాట చెరువుకు శ్రీపాద ఎల్లంపల్లి టు టిఎంసి నుండి కెనాల్ ద్వారా కొత్త మాటుచెరువుకు సాగునీరు రావడం లేదు. ఇట్టి విషయాన్ని ప్రియతమ నాయకులు రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు గౌరవ శ్రీ దుదిల్ల శ్రీధర్ బాబు ఇటీవల అడవి శ్రీరాంపూర్ పర్యటన వచ్చినప్పుడు ప్రజలు మంత్రి విన్నవించుకోవడం జరిగింది. ఈ విషయంపై గౌరవ మంత్రి గారు వెంటనే స్పందించి మీరు వెంటనే వెళ్లి అట్టి కెనాల్ ను మరియు చెరువును పరిశీలించమని చెప్పడం జరిగింది. మంత్రివర్యులు గౌరవ శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు గారి ఆదేశాల మేరకు ఈరోజు ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ గారితో పాటు కమాన్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య, ముత్తారం మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు వాజీదు పాషా , సర్పంచ్ బొంతల అన్నపూర్ణ ఉపేందర్ , ఉప సర్పంచ్ అనవేనా హరిత తిరుపతి, వార్డు సభ్యులు లక్కం లక్ష్మి ప్రభాకర్ సాదా స్వామి వీరగోని అజయ్, మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దేశీని రాజేశం మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కెనాల్ ను మరియు చెరువును పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి అడవి శ్రీరాంపూర్ రైతాంగానికి నీరు అందించడానికి కృషి చేస్తామని చెప్పడం జరిగింది.

## పంచాయతీ నూతన భవనానికి భూమి పూజ


**టీ మీడియా, జనవరి 20, టేక్మాల్ ప్రతినిధి:**



మెదక్ జిల్లా టేక్మాల్ మండలంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారి కృషితో ఎన్ ర్ జి ఎస్ లో ఇరవై లక్షలతో నిధులతో చల్లపల్లి గ్రామానికి నూతన గ్రామపంచాయతీకి ఈరోజు భూమి పూజ చేయడం జరిగింది నూతనంగా ఏర్పడిన చల్లపల్లి గ్రామపంచాయతీకి నూతన బిల్డింగ్ మంజూరు చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారికి గ్రామ సర్పంచ్ వార్డ్ మెంబర్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు గ్రామపంచాయతీ నూతన భవనం మంజూరు కావడానికి కృషిచేసిన టేక్మాల్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మ రమేష్ గారికి ప్రత్యేకంగా అభినందనలు తెలపడం జరిగిందిఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిప్యూటీ డిఈ ప్రభాకర్ గారు పంచాయత్ రాజ్ ఏ ఈ వెంకట్ సార్ టేక్మాల్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నిమ్మరమేష్ గ్రామసర్పంచ్ సంగీత గోపాల్ కార్యదర్శి మదన్ లాల్ ఆర్ టీ ఎ మెంబర్ మల్లారెడ్డి మోహన్ రెడ్డి కాంగ్రెస్ అధ్యక్షుడు యాదయ్య ఎన్ స్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి మహేష్ రెడ్డి మాజీ సర్పంచ్ పాపయ్య టేక్మాల్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు భక్తుల కిషోర్ సాగర్ శంకర్ గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ వార్డు సభ్యులు శ్రీనివాస్ కృష్ణమూర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అలర్ట్..పదో తరగతి పరీక్షల పూర్తి షెడ్యూల్

**టి మీడియా, జనవరి 20 , అమరావతి :**



ఆంధ్రప్రదేశ్ పదో తరగతి విద్యార్థులకు కీలక సమాచారం. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ 2026 మార్చిలో నిర్వహించనున్న ఎసచవతీతీచస్?సీ (రూజ), ఓఎసచవతీతీచస్?సీ (ఉూజ) , వొకేషనల్ పబ్లిక్ పరీక్షల సమగ్ర షెడ్యూల్?ను అధికారికంగా విడుదల చేసింది. ఈ పరీక్షలు 2026 మార్చి 16వ తేదీన ప్రారంభమై, ఏప్రిల్ 1వ తేదీ వరకు కొనసాగనున్నాయి. విద్యార్థులు తమ ప్రిపరేషన్?ను వేగవంతం చేసేందుకు వీలుగా ప్రభుత్వం ముందస్తుగానే ఈ టైమ్ టేబుల్?ను ప్రకటించింది.పరీక్షలన్నీ ఉదయం 09:30 గంటలకు ప్రారంభమవుతాయి. మెజారిటీ ప్రధాన పరీక్షలు మధ్యాహ్నం 12:45 గంటల వరకు జరుగుతాయి. షెడ్యూల్ ప్రకారం మార్చి 16న ఫస్ట్ లాంగ్వేజ్?తో పరీక్షలు మొదలవుతాయి. ఆ తర్వాత మార్చి 18న సెకండ్ లాంగ్వేజ్, మార్చి 20న ఇంగ్లీష్ పరీక్షలు నిర్వహించనున్నారు. విద్యార్థులకు అత్యంత కీలకమైన గణిత పరీక్ష మార్చి 23న జరగనుంది. సైన్స్ విభాగంలో ఫిజికల్ సైన్స్ పరీక్షను మార్చి 25న, బయోలాజికల్ సైన్స్ పరీక్షను మార్చి 28న నిర్వహించేలా బోర్డు ఏర్పాట్లు చేసింది. సోషల్ స్టడీస్ పరీక్ష మార్చి 30న జరుగుతుంది. కొత్త అప్లికేషన్ డేట్ ఇదేప్రధాన సబ్జెక్టుల అనంతరం, మార్చి 31న ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-×× , ఓఎసచవతీతీచస్?సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-× పరీక్షలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 1వ తేదీన ఓఎసచవతీతీచస్?సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-××తో పాటు ఎసచవతీతీచస్?సీ వొకేషనల్ కోర్సు థియరీ పరీక్షలతో ఈ పబ్లిక్ పరీక్షల పర్వం ముగుస్తుంది. సైన్స్ పరీక్షలు, వొకేషనల్ కోర్సుల వంటి కొన్ని నిర్దిష్ట పేపర్లకు మాత్రం ముగింపు సమయం మధ్యాహ్నం 11:15 లేదా 11:30 గంటల వరకు మాత్రమే ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు.పరీక్షల నిర్వహణపై విద్యా బోర్డు కొన్ని కీలక సూచనలు చేసింది. అకడమిక్ కోర్సులకు సంబంధించిన సబ్జెక్టులు ఎసచవతీతీచస్?సీ , ఓఎసచవతీతీచస్?సీ విద్యార్థులకు ఉమ్మడిగా ఉంటాయని పేర్కొంది. ఈ పరీక్షల షెడ్యూల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సెలవుల జాబితా-2026కు లోబడి ఉంటుంది. పరీక్షా సమయంలో విద్యార్థులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, తమకు కేటాయించిన సరైన ప్రశ్నపత్రాన్నే అడిగి తీసుకోవాలని బోర్డు హెచ్చరించింది.పొరపాటున తప్పుడు ప్రశ్నపత్రానికి సమాధానాలు రాస్తే, వారి ఫలితాలను రద్దు చేసే అవకాశం ఉంటుందని, ఆ బాధ్యత విద్యార్థులదేనని అధికారులు తేల్చి చెప్పారు. ఈ షెడ్యూల్?ను ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ అధికారికంగా ధ్రువీకరించారు. విద్యార్థులు నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకుని పరీక్షలు రాయాలని సూచించారు.

# పట్నా హైకోర్టులో సరికొత్త రికార్డు

## ఒకే రోజులో 510 కేసుల విచారణ

**టి మీడియా, జనవరి 20 , పట్నా :**

పట్నా హైకోర్టులో సోమవారం రికార్డు స్థాయిలో కేసులపై విచారణ జరిగింది. ఏకంగా 510 కేసులను ఒకే రోజులో విచారణ జరిపి, హైకోర్టు చరిత్రలోనే సరికొత్త రికార్డును నెలకొల్పింది. సోమవారం (జనవరి 19) జస్టిస్ ఆర్?పీ మిశ్రా ఏకసభ్య ధర్మాసనం మద్యనిషేధ చట్టానికి సంబంధించిన కేసులపై విచారణ జరిపింది.

**బద్దలైన పాత రికార్డు**

పట్నా హైకోర్టు చరిత్రలో ఇప్పటివరకు ఒకే రోజులో ఇంత పెద్ద సంఖ్యలో కేసులపై విచారణ జరిగిన దాఖలాలు లేవు. గతంలో ఒక రోజు 500 కంటే తక్కువ కేసులపై మాత్రమే విచారణ జరిగిన రికార్డు ఉంది. సోమవారం జస్టిస్ ఆర్?పీ మిశ్రా ఏకసభ్య ధర్మాసనంలో మొత్తం 510 కేసులు విచారణకు జాబితా చేశారు. దీంతో సోమవారం సరికొత్త రికార్డ్?ను సృష్టించింది.

**475 కేసులకు తక్షణమే పరిష్కారం**

జాబితాలో ఉన్న అన్ని కేసులను పట్నా కోర్టు సోమవారం విచారణకు పిలిచింది. న్యాయవాదులు హాజరు కాని కేసులను తదుపరి రోజుకు వాయిదా వేస్తూ ఆదేశాలు జారీ చేసింది. న్యాయవాదులు హాజరైన కేసులన్నింటిపై విచారణ పూర్తి చేసింది. మొత్తం 475 కేసులను అదే రోజు పరిష్కారించింది.

**కేసుల నిర్వాహణలో ప్రభుత్వ న్యాయవాదుల పాత్ర**


కేసుల వేగవంతంగా పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సహాయ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు చౌబే జవాహర్, రేణు కుమారి, నిత్యానంద్ తివారీ ముఖ్య పాత్ర పోషించారు. ఏపీపీల బృందం పెద్ద పరిమాణంలో ఉన్న కేసు డైరీలను చదివి, నిందితుల వివరాలను కోర్టుకు స్పష్టంగా తెలియజేశారు. దీంతో కోర్టు త్వరితగతిన ఆదేశాలు జారీ చేయగలిగింది. విచారణ సమయంలో కేసు డైరీలు, అందుకు సంబంధించిన వాస్తవాలు, నిందితుల క్రిమినల్ హిస్టరీ వంటి ప్రతి అంశాన్ని సవివరంగా పరిశీలించామి ప్రాసిక్యూషన్ తరఫు న్యాయవాదులు తెలిపారు. దీంతో కోర్టు త్వరగా నిర్ణయం తీసుకునే అవకాశం లభించిందని చెప్పారు.

**జస్టిస్ ఆర్పీ మిశ్రాపై ప్రసంశలు**

పట్నా హైకోర్టులో జరిగిన ఈ రికార్డు స్థాయి విచారణపై న్యాయవర్గాల్లో విస్తృతంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. జస్టిస్ ఆర్?పీ మిశ్రా ఒకే రోజులో 510 కేసులపై విచారణ జరిపి, ఒక వైపు బాధితులకు ఊరట కల్పించగా,మరోవైపు ఇతర న్యాయమూర్తులకు ఒక ఆదర్శంగా నిలిచారు. ఈ విధమైన చర్యలతో న్యాయస్థానాల్లో పెండింగ్ కేసుల భారం భవిష్యత్తులో గణనీయంగా తగ్గే అవకాశం ఉందని న్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

**కర్ణాటక హైకోర్టులో ఒకే రోజు 600 కేసుల విచారణ**

గతేడాది జూన్?లో కర్ణాటక హైకోర్టు కూడా ఒకే రోజులో ఏకంగా 600 కేసులను విచారణ జరిగింది. బెంగళూరు ప్రిన్సిపల్ బెంచ్?ను ఈ కేసులను విచారించింది. ఆ రోజు జస్టిస్ నాగ ప్రసన్న ధర్మాసనానికి మొత్తం 600 పిటిషన్లు జాబితాలో ఉన్నాయి. ఉదయం నుంచి సాయంత్రం 4 గంటల వరకు విచారణ జరిపారు. ఈ 600 కేసుల్లో 180 పిటిషన్లకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. మరో 87 కేసులను పూర్తిగా విచారించి, తుది నిర్ణయంతో ముగించారు. మిగిలిన పిటిషన్లను తదుపరి విచారణకు వాయిదా వేశారు. అయితే ఇలా విచారించడం తొలిసారి ఏం కాదు. 2025 జనవరి 22న ఒకే రోజులో 801 కేసులను విచారించారు. ఆ రోజు 36 పిటిషన్లను తీర్పు కోసం రిజర్వ్ చేశారు. దాదాపు 572 దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించారు. అందులో 544 కేసులు బెంగళూరు వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు కు సంబంధించినవే కావడం గమనార్హం. అలాగే 2023 జూన్ 12 ఒకే రోజులో 522 కేసులను విచారించి అప్పట్లోనే రికార్డు నెలకొల్పారు. ఆ రికార్డును ఆయన తానే పలుమార్లు అధిగమించారు. అంతకు కొద్ది నెలల ముందు




కూడా ఒకే రోజులో 480కిపైగా కేసులను విచారించిన సందర్భాలు ఉన్నాయి.విద్యార్థులకు అలర్ట్?.. పదో తరగతి పరీక్షల పూర్తి షెడ్యూల్? టి మీడియా, జనవరి 20 , అమరావతి :ఆంధ్రప్రదేశ్ పదో తరగతి విద్యార్థులకు కీలక సమాచారం. రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ 2026 మార్చిలో నిర్వహించనున్న ఎసచవతీతీచస్?సీ (రాూజ), ఓఎసచవతీతీచస్?సీ (ఊూాజ) , వొకేషనల్ పబ్లిక్ పరీక్షల సమగ్ర షెడ్యూల్?ను అధికారికంగా విడుదల చేసింది. ఈ పరీక్షలు 2026 మార్చి 16వ తేదీన ప్రారంభమై, ఏప్రిల్ 1వ తేదీ వరకు కొనసాగనున్నాయి. విద్యార్థులు తమ ప్రిపరేషన్?ను వేగవంతం చేసేందుకు వీలుగా ప్రభుత్వం ముందస్తుగానే ఈ టైమ్ టేబుల్?ను ప్రకటించింది.పరీక్షలన్నీ ఉదయం 09:30 గంటలకు ప్రారంభమవుతాయి. మెజారిటీ ప్రధాన పరీక్షలు మధ్యాహ్నం 12:45 గంటల వరకు జరుగుతాయి. షెడ్యూల్ ప్రకారం మార్చి 16న ఫస్ట్ లాంగ్వేజ్?తో పరీక్షలు మొదలవుతాయి. ఆ తర్వాత మార్చి 18న సెకండ్ లాంగ్వేజ్, మార్చి 20న ఇంగ్లీష్ పరీక్షలు నిర్వహించనున్నారు. విద్యార్థులకు అత్యంత కీలకమైన గణిత పరీక్ష మార్చి 23న జరగనుంది. సైన్స్ విభాగంలో ఫిజికల్ సైన్స్ పరీక్షను మార్చి 25న, బయోలాజికల్ సైన్స్ పరీక్షను మార్చి 28న నిర్వహించేలా బోర్డు ఏర్పాట్లు చేసింది. సోషల్ స్టడీస్ పరీక్ష మార్చి 30న జరుగుతుంది. కొత్త అప్లికేషన్ డేట్ ఇదేప్రధాన సబ్జెక్టుల అనంతరం, మార్చి 31న ఫస్ట్ లాంగ్వేజ్ పేపర్-×× , ఓఎసచవతీతీచస్?సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-× పరీక్షలు నిర్వహిస్తారు. ఏప్రిల్ 1వ తేదీన ఓఎసచవతీతీచస్?సీ మెయిన్ లాంగ్వేజ్ పేపర్-××తో పాటు ఎసచవతీతీచస్?సీ వొకేషనల్ కోర్సు థియరీ పరీక్షలతో ఈ పబ్లిక్ పరీక్షల పర్వం ముగుస్తుంది. సైన్స్ పరీక్షలు, వొకేషనల్ కోర్సుల వంటి కొన్ని నిర్దిష్ట పేపర్లకు మాత్రం ముగింపు సమయం మధ్యాహ్నం 11:15 లేదా 11:30 గంటల వరకు మాత్రమే ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు.పరీక్షల నిర్వహణపై విద్యా బోర్డు కొన్ని కీలక సూచనలు చేసింది. అకడమిక్ కోర్సులకు సంబంధించిన సబ్జెక్టులు ఎసచవతీతీచస్?సీ , ఓఎసచవతీతీచస్?సీ విద్యార్థులకు ఉమ్మడిగా ఉంటాయని పేర్కొంది. ఈ పరీక్షల షెడ్యూల్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సెలవుల జాబితా-2026కు లోబడి ఉంటుంది. పరీక్షా సమయంలో విద్యార్థులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, తమకు కేటాయించిన సరైన ప్రశ్నపత్రాన్నే అడిగి తీసుకోవాలని బోర్డు హెచ్చరించింది.పొరపాటున తప్పుడు ప్రశ్నపత్రానికి సమాధానాలు రాస్తే, వారి ఫలితాలను రద్దు చేసే అవకాశం ఉంటుందని, ఆ బాధ్యత విద్యార్థులదేనని అధికారులు తేల్చి చెప్పారు. ఈ షెడ్యూల్?ను ప్రభుత్వ పరీక్షల విభాగం డైరెక్టర్ అధికారికంగా ధ్రువీకరించారు. విద్యార్థులు నిర్ణీత సమయానికి ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకుని పరీక్షలు రాయాలని సూచించారు.గేమ్స్ ఆడొద్దు అన్నందుకు యువతి ఆత్మహత్యాయత్నం టి మీడియా, జనవరి 20 , మెదక్ :ఇటీవలి కాలంలో యువతీ యువకులు చిన్న చిన్న కారణాలకే క్షణికావేశంలో దారుణాలకు ఒడిగడుతున్నారు. చదువులో రాణించడం లేదని, జాబ్ రావడం లేదని, లవ్ ఫెయిల్ అయ్యిందని, తల్లిదండ్రులు మందలించారని ఇలా రకరకాల కారణాలతో తనువులు చాలిస్తున్నారు. తాజాగా మెదక్ జిల్లా హవేలిఘనపూర్ (మం) ముత్తాయిపల్లిలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. మొబైల్ లో గేమ్స్ ఆడొద్దని తల్లిదండ్రులు మందలించినందుకు 19 ఏళ్ల యువతి షాకింగ్ డెసిషన్ తీసుకుంది. ఫోన్లో గేమ్స్ కి బానిసైన శిరీష(19). తరచు మొబైల్ వాడొద్దని హెచ్చరించినప్పటికీ తీరు మార్చుకోకపోవడంతో తల్లి మందలించింది. దీంతో మనస్తాపానికి గురైన యువతి ఎలుకల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించి ప్రాణాలు కోల్పోయింది. కూతురి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

## ఘనంగా వాసవి మాత దేవికి నివాళులు

**టీమీడియా,జనవరి20,ఎండపల్లి:**




రాజారాంపల్లి గ్రామంలో ఆర్యవైశ్య నాయకుల ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవికి ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ ఆర్యవైశ్యపేద కుటుంబాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల రమేష్ గుప్తానేతృత్వంలో కార్యక్రమన్ని వైభవంగా నిర్వహించారు. పశ్చిమ గోదావరిజిల్లాలోని పెనుగొండను వాసవి పెనుగొండ' జిల్లాగా మార్చి నశుభసందర్భాన్ని పురస్కరించుకుని నాయకులు హర్షం వ్యక్తం చేస్తూపాలాభిషేకం నిర్వహించారు. ఈ చారిత్రాత్మక నిర్ణయం వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మంత్రి నారా లోకేష్?ల కృషి ఎంతో ఉందని ఈ సందర్భంగా కొనియాడారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలపై హర్షంఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాలకు ఓ సి 10శాతం రిజర్వేషన్లు కల్పించినందుకు గాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి నాయకులు కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం చేశారు. ఈ రిజర్వేషన్ల వల్ల గత ఆరు నెలల కాలంలో అనేక ఆర్యవైశ్య ఇతర ఓసీ పేద కుటుంబాల నిరుద్యోగులకు ప్రభుత్వఉద్యోగాలు లభించడం శు భపరిణామమని రమేష్ గుప్తా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వెలగటూర్ అధ్యక్షులు సదాశివ గుప్తా, సతీష్ గుప్తా, రవికిరణ్ గుప్తా, చంద్రశేఖర్ గుప్తా, ఇరుకుల్ల సంతోష్ గుప్తా, ముత్యం శ్రీనివాస్ గుప్తా, గంప సంతోష్ గుప్తా, భూషణం గుప్తా, లక్ష్మణ్ గుప్తా, లడ్డు రవి కిరణ్ పెద్ద సంఖ్యలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## అక్రమాలు బయటపట్టినందుకే నోటీసులు

(మొదటిపేజీ తరువాయి..)

నోటీసులు వచ్చాయని కేటీఆర్? ఆరోపించారు. సీఎం తన బావమరిది సృజన్?రెడ్డికి ఇప్పటికే 9 కాంట్రాక్టులు ఇచ్చారని అన్నారు. సింగరేణి బొగ్గు గనుల టెండర్ల విషయంలో అవినీతి జరుగుతోందని తెలిపారు. వేల కోట్లతో ముడిపడిన టెండర్ల విషయంలో సైట్ విజిట్? చేయాలనే నిబంధన పెట్టి, ఇతర రాష్ట్రాలు, విదేశీ సంస్థలు బిడ్? వేయకుండా కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు. సైట్ విజిట్?కు వచ్చిన కాంట్రాక్టర్లను రేవంత్?రెడ్డి బావమరిది సృజన్?రెడ్డి బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఇంకెవరూ బిడ్? వేయకుండా కాంట్రాక్టులు సృజన్?రెడ్డికే కట్టబెడుతున్నారని తెలిపారు.

**న్యాయపరంగా పోరాడుతాం**

సింగరేణి టెండర్ల కుంభకోణంలో అసలైన సూత్రధారి సీఎం బావమరిది సృజన్?రెడ్డే అని కేటీఆర్? ఆరోపించారు. సింగరేణి టెండర్లపై తక్షణమే సిట్టింగ్? జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్? చేశారు. ఈ ప్రభుత్వంపై న్యాయపరంగా పోరాడుతామని, ఎన్ని కేసులు పెట్టినా, విచారణలు చేసినా పునీతులమై తిరిగి వస్తామని స్పష్టం చేశారు.

**20 శాతం కమిషన్**

రేవంత్ రెడ్డి అడ్డగోలు సిట్ విచారణల పేరుతోనే ఎన్ని తమాషాలు చేసినా, కాంగ్రెస్ పార్టీ హామీలు, పాలనా వైఫల్యంపై నిరంతరం ప్రశ్నిస్తూనే ఉంటామని కేటీఆర్? తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే స్కాంగ్రెస్ అని, ఒక మంత్రి 20 శాతం, ఇంకో మంత్రి బ్యాగ్ మ్యాన్ అని విమర్శించారు. ఈ మొత్తం ఫోన్ ట్యాపింగ్ అంశంలో ఒక్క అధికారి కూడా ఇప్పటిదాకా ఎందుకు బయటకు మాట్లాడలేదని? ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి లీకులు ఇచ్చి ఎన్ని రోజులు ఇలా గడుపుతారని అన్నారు.ఎలాంటి ఆధారాలు లేకుండా, అధికారిక సమాచారం లేకుండా ఎన్ని రోజులు తమాషాలు నడిపిస్తారు? అని కేటీఆర్ ప్రశ్నించారు. కేవలం హరీశ్ రావుపై కుట్రతో, జైలుకు పంపించాలన్న దురుద్దేశంతోనే సుప్రీంకోర్టులో ప్రజాధనంతో మరీ ప్రభుత్వం వాదనలు వినిపించిందన్నారు. హరీశ్ రావు బయటపెట్టిన సమాచారం సరైంది కాకపోతే ఆ శాఖ మంత్రి, సింగరేణి అధికారులు ఇప్పటిదాకా ఒక్కరూ ఎందుకు మాట్లాడలేదు? అని కేటీఆర్ ప్రశ్నించారు.

# బాధ్యతలు స్వీకరించిన నితిన్ నబీన్

- దిల్లీలో సంబరాలు

**టి మీడియా, జనవరి 20 , ఢిల్లీ బ్యూరో :**

భారతీయ జనతా పార్టీ నూతన సారథిగా నితిన్ నబీన్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. మంగళవారం (జనవరి 20, 2026) న్యూఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో జరిగిన అత్యంత వైభవంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పార్టీ జాతీయ అధ్యక్షుడిగా పగ్గాలు స్వీకరించారు. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్?నాథ్ సింగ్, మాజీ అధ్యక్షుడు జేపీ నడ్డా సహా పలువురు కేంద్ర మంత్రులు, బీజేపీ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమక్షంలో ఈ అపూర్వ ఘట్టం ఆవిష్కృతమైంది. బిహార్?కు చెందిన సీనియర్ నేత, వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నితిన్ నబిన్, ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పేందుకు సిద్ధమయ్యారు.

**అట్టహాసంగా బాధ్యతల స్వీకరణ**

పార్టీ ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఉదయం వేద మంత్రోచ్ఛారణల మధ్య బాధ్యతల స్వీకరణ కార్యక్రమం జరిగింది. ఇప్పటివరకు అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డా, నూతన అధ్యక్షుడు నితిన్ నబిన్?కు పుష్పగుచ్ఛం అందించి సాదరంగా ఆహ్వానించారు. నబిన్?ను అధ్యక్ష కుర్చీలో కూర్చోబెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ప్రధాని మోదీ నూతన అధ్యక్షుడిని ఆలింగనం చేసుకుని అభినందించారు. పార్టీ అగ్రనేతలంతా వేదికపై నిలిచి సంఘీభావం తెలిపారు.

**27 ఏళ్ల తర్వాత దిల్లీలో**

గత ఎన్నికల ఫలితాలను నడ్డా విశ్లేషించారు. “2024 లోక్?సభ ఎన్నికల ఫలితాలు మన అంచనాలకు తగ్గట్టు రాలేదు. అది పార్టీనే కాదు, దేశ ప్రజలను కూడా ఆశ్చర్యపరిచింది. ఓటర్లలో నిరాశ కలిగింది. కానీ ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ప్రజలు ఆ చిన్న తప్పులను సరిదిద్దుకున్నారు. మోదీకి ఆశీస్సులు అందించారు. హరియాణాలో గెలిచాం. మహారాష్ట్రలో రికార్డు విజయం సాధించాం. ముఖ్యంగా 27 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత దిల్లీలో మళ్లీ బీజేపీ ప్రభుత్వం ఏర్పడింది. కమలం వికసించింది” అని నడ్డా గుర్తు చేశారు. హరియాణా ఎన్నికల సమయంలో విపక్షాలు ఫలితాలు రాకముందే స్వీట్లు పంచుకున్నాయని, కానీ ప్రజలు వారికి బుద్ధి చెప్పారని ఎద్దేవా చేశారు.

**నితిన్ నబీన్ ప్రస్థానం ఇదీ**

యువ వయసులోనే అత్యున్నత పదవిని అలంకరించిన నితిన్ నబీన్ రాజకీయ ప్రయాణం చాలా ఆసక్తికరంగా సాగింది. 1980, మే 23న ఝార్ఖండ్?లోని రాంచీలో జన్మించారు. చాలా చిన్న వయసులోనే ఎన్నికల రాజకీయాల్లోకి వచ్చారు. 2006లో తొలిసారి బిహార్ అసెంబ్లీకి పట్నా వెస్ట్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2010 నుంచి 'బంకీపూర్' నియోజకవర్గం ఆయనకు కంచుకోటగా మారింది. 2010, 2015, 2020, ఇటీవల 2025లో జరిగిన ఎన్నికల్లోనూ గెలిచి, వరుసగా 5 సార్లు ఎమ్మెల్యేగా రికార్డు సృష్టించారు.

**మంత్రిగా, వ్యూహకర్తగా**

నితిన్ నబీన్ కేవలం ప్రజాప్రతినిధి మాత్రమే కాదు, పరిపాలనా దక్షుడు కూడా. బిహార్ ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రిగా కీలక శాఖలు నిర్వహించారు. రోడ్లు భవనాలు, పట్టణాభివృద్ధి, న్యాయ శాఖ మంత్రిగా పనిచేశారు. పార్టీలోనూ ఆయన చెరగని ముద్ర వేశారు. సిక్కిం, చత్తీస్?గఢ్ వంటి రాష్ట్రాలకు బీజేపీ ఇన్?ఛార్జ్?గా వ్యవహరించి, అక్కడ పార్టీని బలోపేతం చేశారు. ఆయనకున్న సంస్థాగత నైపుణ్యం, పరిపాలనా అనుభవం ఆయన్ను ఈ స్థాయికి చేర్చాయి.

**ఏకగ్రీవంగా ఎన్నిక**

బీజేపీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియ ఏకపక్షంగా సాగింది. దేశవ్యాప్తంగా 36 రాష్ట్రాలకు గానూ 30 రాష్ట్రాల్లో సంస్థాగత ఎన్నికలు పూర్తయ్యాయి. నిబంధనల ప్రకారం 50 శాతం రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగితే జాతీయ అధ్యక్షుడి ఎన్నిక నిర్వహిస్తారు. జనవరి 16న ఎన్నికల షెడ్యూల్, ఓటర్ల జాబితా విడుదలైంది. జనవరి 19న (సోమవారం) నామినేషన్ల ప్రక్రియ జరిగింది. మొత్తం 37 సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలయ్యాయి. ఈ 37 సెట్లు కూడా నితిన్ నబీన్?ను బలపరుస్తూనే వచ్చాయి. ప్రధాని మోదీ, అమిత్ షా, రాజ్?నాథ్ సింగ్ వంటి అగ్రనేతలే ఆయన పేరును ప్రతిపాదించారు. దీంతో రిటర్నింగ్ అధికారి కె.లక్ష్మణ్ ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

# శిథిలావస్థకు సర్కార్ భవనాలు

- భయం గుప్పిట్లో సిబ్బంది

**టి మీడియా, జనవరి 20 , బంటుమిల్లి :**

పెచ్చులూడిన శ్లాబు, పగిలిన గోడలు, విరిగిన పెంకులు, తుప్పు పట్టిన ఇనుప చువ్వలు, అధ్వానంగా మారిన స్విచ్?బోర్డులు, ఇవన్నీ చూసి ఇవేవో పాడు పడిన భవనాలు అనుకుంటే మీరు పొరబడినట్లే. ఇవన్నీ నిత్యం జనంతో కిటకిటలాడే ప్రభుత్వ కార్యాలయాలు. కృష్ణా జిల్లాలోని పలు ప్రభుత్వ ఆఫీసుల పరిస్థితి ఇలా దయనీయంగా మారింది.కృష్ణా జిల్లాలోని ప్రజలకు సేవలు అందించే ప్రభుత్వ కార్యాలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం కొత్త కార్యాలయాల నిర్మాణాల పనులు చేపట్టింది. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వీటిని పట్టించుకోకపోవడం వల్ల పునాదుల్లో మొక్కలు, చువ్వలు తుప్పు పట్టిపోతున్నాయి. వైఎస్సార్సీపీ నిర్లక్ష్యంతో ఏళ్లుగా కొత్త భవనాలు పునాదుల్లోనే ఆగిపోయాయి.

**పెచ్చులూడుతున్న ప్రభుత్వ భవనాలు**

ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన అధికారులు గత ప్రభుత్వ నిర్వాకం వల్ల పెచ్చులూడి పడుతున్న భవనాల్లో దినదిన గండంగా



విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది. చిన్నపాటి వర్షాలు వస్తే అధికారులు కుర్చీలపై కాళ్లు పెట్టుకొని విధులు నిర్వహించాల్సిన దుస్థితి. కూటమి ప్రభుత్వంలో అయినా ఈ సమస్యకు పరిష్కారం చూపాలని కార్యాలయాలకు వస్తున్న ప్రజలు బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్న అధికారులను కోరుతున్నారు. కృష్ణాజిల్లా పెడన నియోజకవర్గం బంటుమిల్లి ఎమ్మార్వో కార్యాలయానికి దాదాపు 19 గ్రామాల ప్రజలతో పాటు బంటుమిల్లి ప్రజలు వివిధ పనుల నిమిత్తం ఇక్కడికి వస్తుంటారు. ఈ కార్యాలయం శిథిలావస్థకు చేరడంతో ఎప్పుడూ కూలిపోతుందో తెలియకుండా ఉంది.

**ఇక్కడ విధులంటే ఆశలు వదులుకోవడమే**

శిథిలావస్థకు చేరిన భవనంలో విధులు నిర్వహించాలంటే ప్రాణాలపై ఆశలు వదిలేసుకోవడమేనని సిబ్బంది అంటున్నారు. ఈ కార్యాలయానికి రావాలన్నా ప్రజలు భయపడుతున్నారు. ఈ కార్యాలయ దుస్థితిని మార్చేందుకు 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వం సుమారు 80 లక్షల రూపాయలతో కొత్త ఎమ్మార్వో ఆఫీస్ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. పనులు శరవేగంగా జరుగుతున్న సమయంలో ప్రభుత్వం మారడంతో ఈ కార్యాలయ నిర్మాణానికి గ్రహణం పట్టింది. 2019 వరకు దాదాపు 70 శాతం కార్యాలయ నిర్మాణం పూర్తయింది.2019లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఆ 30 శాతం పనులు పూర్తి చేయకుండా నిలిపి వేసింది. దీంతో 5 ఏళ్ల పాటు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత మిగిలిన పనులు పూర్తి అవుతాయని ప్రజలు భావించారు. అయితే రోజులు వెళ్లిపోతున్నాయి తప్ప ఆఫీస్ మాత్రం పూర్తి కావడం లేదు. ఒక్క బంటుమిల్లి ఎమ్మార్వో కార్యాలయమే కాదు జిల్లాలో చాలా ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణాలు నిలిచిపోయి ప్రభుత్వం వైపు దీనంగా చూస్తున్నాయి.ఇదొక్కటే కాదు జిల్లాలోని చాలా కార్యాలయాల పరిస్థితి ఇలాగే ఉంది. గుడివాడలోని తహసీల్దార్? కార్యాలయం మరీ అధ్వానంగా మారింది. ఎక్కడికక్కడ పెంకులు విరిగిపోయాయి. మిగిలిన పెంకులు ఎక్కడ మీద పడతాయోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కొత్త భవనాన్ని నిర్మించాలని కోరుతున్నారు.

# గోదావరి పుష్కరాలు

- గోష్పాద క్షేత్రంలో మొదలుకాని పనులు

**టి మీడియా, జనవరి 20 , గోష్పాద :**

గోదావరిలో నిత్యం విశేష సంఖ్యలో భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి బాలా త్రిపుర సుందరి సమేత సుందరేశ్వర స్వామిని దర్శించుకునే దివ్య ధామం కొవ్వూరు గోష్పాద క్షేత్రం. ఇంతటి పవిత్రమైన క్షేత్రం అపరిశుభ్ర పరిసరాలు, ప్రమాదకర పరిస్థితులకు నెలవుగా మారింది. వచ్చే ఏడాది నిర్వహించే గోదావరి మహా పుష్కరాల్లో రాజమహేంద్రవరంతో పాటు ఆవలి ఒడ్డున ఉన్న కొవ్వూరు ఘాట్లు కీలకంగా మారనున్నాయి. ఈ పరిస్థితుల్లో తీరం అభివృద్ధి పనులు ఇంకా ప్రారంభం కాకపోవటంపై భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**కోట్ల మంది భక్తుల రాక**

గోదావరి మహా పుష్కరాలు 2027 జూన్ 26 నుంచి 12 రోజులపాటు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది. కోట్ల మంది భక్తులు తరలివచ్చి అఖండ గోదావరి తీరంలోని రాజమహేంద్రవరంతో పాటు వివిధ ప్రాంతాల్లో పుణ్యస్నానాలు ఆచరిస్తారు. ఆ మహాక్రతువు నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు అవసరమవుతాయి. రాజమహేంద్రవరానికి ప్రత్యామ్నాయంగా విజయవాడ తెలంగాణ వైపు నుంచి వచ్చే భక్తులు కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో పుణ్యస్నానం ఆచరించేందుకు ఈసారి ఏర్పాట్లు చేయాలని ప్రజాప్రతినిధులు, అధికారులు ఇప్పటికే నిర్ణయించారు. గోష్పాద క్షేత్రంలో పుణ్యస్నానం ఆచరించి బాలా త్రిపుర సుందరి సమేత సుందరేశ్వర స్వామిని దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తుంటారు.



**కొవ్వూరులో కొత్తగా ఐదు ఘాట్ల నిర్మాణం**

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో 16 నియోజకవర్గాల్లోని 34 మండలాల్లో గోదావరి మహా పుష్కరాలకు సంబంధించి భక్తులు స్నానాలు చేసేందుకు ఘాట్లు సిద్ధం చేయాల్సి ఉంది. కొత్తగా 97 ఘాట్లు నిర్మించాల్సి ఉంది. 250 పాత ఘాట్లకు మరమ్మతులు చేయాలని జలవనరుల శాఖ అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు. కొవ్వూరులో కొత్తగా ఐదు ఘాట్ల నిర్మాణం, 30 ఘాట్ల మరమ్మతులు ఈ ప్రతిపాదనలో ఉన్నాయి. అయితే ఇప్పటివరకు పనులు మాత్రం ప్రారంభం కాలేదు.

**ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి**

కొవ్వూరు గోష్పాద క్షేత్ర పరిసరాలన్నీ అపరి శుభ్రంగా ఉండటంతో భక్తులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. ఘాట్లు చెత్తా చెదారాలతో నిండిపోయాయి. గోదావరిలో స్నానమాచరించాలంటే నాచు పేర్కొన్న మెట్ల పైనుంచి జారి నదిలో పడిపోతున్నామని భక్తులు ఆవేదన చెందుతున్నారు. గోదావరి ఏటిగట్టు పరివాహక ప్రాంతమంతా చెత్త చెదారాలతో నిండి దుర్గంధం వస్తోంది. మహిళలు దుస్తులు మార్చుకునేందుకు ఉన్న కొద్దిపాటి గదులు లోపలికి అడుగు పెట్టలేని విధంగా ఉన్నాయి. అలాగే కొవ్వూరులో ప్రధాన రహదారులు, అనుబంధ రహదారులు, పార్కింగ్ ప్రాంతాలు, వాటి అభివృద్ధి పనులు, నూతన నిర్మాణాలు చేపట్టాల్సి ఉంది. ప్రతి పన్నెండేళ్లకు ఒకసారి ఈ మహా పుష్కరాలు జరుగుతాయి.

**మొదటగా 1884లో గోదావరి పుష్కరాలు**

గోదావరి మన రాష్ట్రంలో అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, డాక్టర్? బీఆర్? అంబేద్కర్? కోనసీమ జిల్లాల పరిధిలో ప్రవహిస్తుంది. గత పుష్కరాల కోసం 202 ఘాట్లు ఏర్పాటు చేశారు. ఇందులో కుడివైపు 127, ఎడమవైపు 75 ఘాట్లు ఉన్నాయి. గోదావరిలో 2027లో జరగబోయే పుష్కరం 9వది. మొదటగా 1884లో గోదావరి పుష్కరాలు ప్రారంభమయ్యాయి. ఆ తరువాత భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక 1956 లో మొదటి పుష్కరాలు జరిగాయి. తరువాత ప్రతి 12 సంవత్సరాలకు ఒకసారి ఈ పుష్కరాలు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రశాంతగా జరుగుతున్నాయి. ఈసారి గోదావరి పుష్కరాల నిర్వహణలో ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి.

## బిజినెస్ ఫ్రెండ్లీ స్టేట్‌గా మారుస్తున్నాం

(మొదటిపేజీ తరువాయి...)

వచ్చాయని గుర్తు చేశారు. 1000 కిలోమీటర్లకు పైగా సముద్ర తీరం, పోర్టులు, ఎయిర్ పోర్టులు ఏపీకి ఉన్న బలం అన్నారు. వచ్చే 3-4 ఏళ్లలో 50 లక్షల ఎకరాల్లో ప్రకృతి సేద్యం లక్ష్యంగా ప్రభుత్వ పని చేస్తోందని వెల్లడించారు.ఏపీకి వచ్చి అమలు చేస్తున్న పాలసీలు, పెట్టుబడులకు ఉన్న సానుకూల పరిస్థితుల్ని స్వయంగా చూడాలని పారిశ్రామిక వేత్తలను కోరారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లాంటి విధానాలను పరీక్షించాకే పెట్టుబడులపై నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేసారు. ఏపీకి మించిన అత్యుత్తమ పెట్టుబడుల గమ్యస్థానం మరొకటి లేదని ఏపీ పారిశ్రామికవేత్తలకు అతిపెద్ద మార్కెట్ అవుతుందని స్పష్టం చేశారు.

**నేషన్ ఫస్ట్ అనే స్ఫూర్తిని చాటేలా**

ప్రపంచ ఆర్థిక సదస్సులో పార్టనర్ విత్ ఇండియా పేరిట ఏర్పాటు చేసిన ఇండియా లాంజ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రులు ప్రహ్లాద్ జోషి, రామ్మోహన్ నాయుడు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్, ఝార్ఖండ్ సీఎం హేమంత్ సొరేన్, గుజరాత్ ఉపముఖ్యమంత్రి హర్ష్ రమేశ్ కుమార్ సంఘవి, కేరళ మంత్రి పి.రాజీవ్, యూపీ మంత్రి సురేశ్ కుమార్ ఖన్నా, తెలంగాణా మంత్రి డి.శ్రీధర్ బాబు లు హాజరయ్యారు. అంతర్జాతీయ జాతీయ వేదిక ప్రపంచ ఆర్థిక సదస్సులో నేషన్ ఫస్ట్ అనే స్ఫూర్తిని చాటేలా ఇండియా లాంజ్ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. టీమ్ ఇండియాగా ఒకే వేదిక పైకి వచ్చి వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మంత్రులు ఐక్యతను చాటి చెప్పారు.

**యూఏఈకి చెందిన సుమారు 40 సంస్థలు**

ఆంధ్రప్రదేశ్ ఫుడ్ ప్రాసెసింగ్ రంగంతో కలిసి పనిచేసేందుకు యూఏఈ అంగీకారం తెలిపింది. దావోస్ పర్యటనలో ఉన్న సీఎం చంద్రబాబు అరబ్ ఎమిరేట్స్ ఆర్థిక, పర్యాటకశాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మార్రీతో భేటీ అయ్యారు. ఏపీలో దుబాయ్ ఫుడ్ క్లస్టర్? ఏర్పాటు సహా ఆర్థిక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై చర్చించారు. యూఏఈకి చెందిన సుమారు 40 సంస్థలు ఏపీలో ఏర్పాటు చేసేలా తోడ్పాటు అందిస్తామని మార్రీ తెలిపారు.ఆహార భద్రత, లాజిస్టిక్స్, పోర్ట్ ఆధారిత పరిశ్రమలు, పునరుత్పాదకశక్తి, పట్టణాభివృద్ధి, పర్యాటకం, మౌలిక వసతుల రంగాల్లో పెట్టుబడుల అవకాశాలను అల్ మార్రీకి సీఎం చంద్రబాబు వివరించారు. యూఏఈకి చెందిన షరాఫ్ గ్రూప్లో ఏపీలో మల్టీ మోడల్ లాజిస్టిక్స్ పార్క్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనపై చర్చ జరిగింది. లైట్ గేజ్ స్టీల్ ఫ్రేమింగ్ సాంకేతికతతో అమరావతిలో ఆధునిక నిర్మాణ యూనిట్ ఏర్పాటు, డీపీ వరల్డ్?తో కలిసి పెద్ద స్థాయి పోర్ట్ టెర్మినల్స్, లాజిస్టిక్స్ మౌలిక వసతుల అభివృద్ధి కోసం పని చేయనున్నారు. విశాఖలో లూలూ గ్రూప్ మెగా షాపింగ్ మాల్ నిర్మాణం పైనా చర్చించారు. యూఏఈతో వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా ఏపీలో పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు, ఎగుమతులు మరింత వేగంగా పెరుగుతాయని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రులు లోకేశ్?, టీజీ భరత్ పాల్గొన్నారు.

## ఎంఎన్ఆర్ ఉచిత మేగా వైద్య శిబిరం

**టీ మీడియా ,జనవరి 20, టేక్మాల్ ప్రతినిధి:**

మండల పరిధిలోని కుసంగి గ్రామంలో స్థానిక గ్రామపంచాయతీ వద్ద ఎంఎన్ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు ఇందులో ఉచిత ఆపరేషన్లు కంటి ఆపరేషన్లు గడ్డలు కంతులు అర్శమొలలు వంటి పలు వ్యాధులకు వివిధ జనరల్ సర్జరీల పరీక్షల కోసం గ్రామస్తులు పరీక్ష చేసుకోగా వీరిలో కొంత మందికి డాక్టర్లు పరీక్షించి మెరుగైన వైద్య చికిత్స కోసం ఎంఎనఆర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కు రెఫరెంట్ చేయడం జరిగింది. ఉచిత వైద్య సేవలు చేయడం జరుగుతుందని ఈ వైద్య శిబిరానికి సహకరించిన ఎం ఎన్ ఆర్ ఆస్పత్రి యాజమాన్యానికి వైద్య బృందానికి గ్రామం తరపున యువకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్, ఉప సర్పంచ్, సుబ్బారావు,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గ్రామ పెద్దలు నారాయణ గౌడ్, వెంకట్, శ్రీనివాస్, లక్ష్మయ్య, రాంరెడ్డి, అడివయ్య, రమేష్, ఆంజనేయులు, యాద గౌడ్, అనిల్ గౌడ్, యాదయ్య, ఏం ఎన్ ఆర్ ,వైద్య బృందం పలువురు పాల్గొన్నారు.

